# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 20.08.2021

## విద్యార్థి, నిరుద్యోగుల అరెస్ట్‌లను ఖండించండి
## ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వాలని, జాబ్‌క్యాలెండర్‌ను విడుదల చేయాలని, ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించాలని, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని, నిరుద్యోగభృతి అమలు తదితర న్యాయమైన డిమాండ్లతో ఈ రోజు ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీలు ప్రగతిభవన్ ముట్టడికి పిలుపునిచ్చాయి. జిల్లాల నుండి ప్రగతిభవన్‌కు వస్తున్న వందలాది మంది కార్యకర్తలనుఎక్కడికక్కడ అడ్డుకుని అరెస్టులు చేయడంమే కాకుండా ప్రగతిభవన్‌వరకు చేరుకున్న వందలాది మంది విద్యార్థులపై, నిరుద్యోగులపై పోలీసులు అక్రమ అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్లలో నిర్బంధించారు. ఈ అక్రమ అరెస్టులను సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూ, తక్షణమే వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రం వస్తే తమకు నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయనుకున్న యువతకు రాష్ట్రమొచ్చి ఏడేళ్ళు దాటినా వారికి నిరాశే మిగిలింది. పీఆర్‌సీ ప్రకారం రాష్ట్రంలో 1.91 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎన్నికలు వచ్చినప్పుడే ఉద్యోగాల భర్తీపై ముఖ్యమంత్రి, మంత్రులు మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారు తప్ప, ఒక నిర్దిష్టమైన కార్యాచరణను ప్రకటించకుండా తప్పించుకుంటున్నది. విద్యార్థులు, నిరుద్యోగుల ఆందోళన, ప్రజా ఉద్యమాలపై టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. పోలీస్ నిర్బంధాలు, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు. తక్షణమే ఉద్యోగాల భర్తీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
**రాష్ట్ర కార్యదర్శి**